ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 14.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అస్సాం పర్యటనలో భాగంగా ఈరోజు సిల్చార్‌లో 23 వేల 550 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు పంజాబ్‌లోని మోగా జిల్లాలో నిర్వహించే ర్యాలీలో పాల్గొంటారు.

3. దేశంలోని అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

4. మహిళల హాకీ ప్రపంచ కప్ క్వాలిఫైయర్స్ 2026 ఫైనల్ లో ఈరోజు భారత్, ఇంగ్లాండ్ జట్లు తలపడుతాయి.

-----------------------------

**PM ASSAM VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు అస్సాంలోని సిల్చార్‌లో 23 వేల 550 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సిల్చార్‌లోని అంబికాపూర్‌లో మూడు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఇందులో 22 వేల 8 వందల 64 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సిల్చార్ హై-స్పీడ్ కారిడార్, సుమారు 5 వందల 65 కోట్ల రూపాయల వ్యయంతో సిల్చార్ టౌన్ ఫ్లైఓవర్, నూట 22 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే పథర్‌కండి వ్యవసాయ కళాశాల ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ

సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ...

**S/B – PM MODI**

**NSD**

-------------------------

**PM - KOLKATA VISIT**

అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మధ్యాహ్నం కోల్‌కతాకు చేరుకుంటారు. ఈ పర్యటనలో మోదీ దాదాపు 18 వేల 6 వందల 80 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఈ ప్రాంతంలో రోడ్డు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే 420 కిలోమీటర్లకు పైగా పొడవున్న, దాదాపు 16 వేల 9 వందల 90 కోట్ల రూపాయల విలువైన అనేక జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టులు రోడ్డు భద్రతా మెరుగుపరుస్తాయని, ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తాయని, ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయని, ఈ ప్రాంతంలో పర్యాటకం, ఆర్థిక వృద్ధికి దోహదపడుతాయని భావిస్తున్నారు. ప్రధానమంత్రి పలు కొత్త జాతీయ రహదారి ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన చేస్తారు. వీటిలో NH-116Aలోని 231 కిలోమీటర్ల పొడవైన నాలుగు లేన్ల ఖరగ్‌పూర్-మోరేగ్రామ్ ఆర్థిక కారిడార్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ పర్యటనలో ప్రధానమంత్రి అనేక నౌకా సంబంధిత ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. రైల్వే రంగంలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో రైళ్ల అనుసంధానాన్ని బలోపేతం చేసే పురులియా ఆనంద్ విహార్ టర్మినల్ ఢిల్లీ ఎక్స్ ప్రెస్ రైలు సేవలను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభిస్తారు.

**NSD**

-------------------------

**PUNJAB - SHAH RALLY**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు పంజాబ్‌లోని మోగా జిల్లాలో నిర్వహించే ర్యాలీలో పాల్గొంటారు. వచ్చే ఏడాది జరగనున్న పంజాబ్ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో బిజెపి

రాజకీయ ప్రచారంలో భాగంగా **'బద్లావ్ '** పేరుతో ఈ ర్యాలీని నిర్వహిస్తున్నారు. కాగా ఈర్యాలీలో పాల్గొనేందుకు హోంమంత్రి అమిత్ షా ఈ మధ్యాహ్నం మోగాలోని కిలి చహ్లాన్ గ్రామానికి చేరుకుంటారు. ఈ ర్యాలీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్ బిట్టుతో పాటు పంజాబ్ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు పాల్గొంటారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

**NSD**

**-------------------------**

**VP - HM**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్  ఈరోజు హిమాచల్ ప్రదేశ్ లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో ఉపరాష్ట్రపతి కాంగ్రా జిల్లాలోని ధర్మశాలలో హిమాచల్ ప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం 9వ స్నాతకోత్సవానికి హాజరవుతారు. ఈ కార్యక్రమంలో 12 మంది ప్రతిబావంతులైన విద్యార్థులకు బంగారు పతకాలను, 8 మంది విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాలను ప్రదానం చేస్తారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో మొత్తం 524 మంది విద్యార్థులు పీజీ పట్టాలు అందుకుంటారు.ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ కవిందర్ గుప్తా, ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖ్, తదితరులు పాల్గొంటారు.

**NSD**

**-------------------------**

**PARLIAMENT - CEC**

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ తృణమూల్ కాంగ్రెస్ సహా ఇండి కూటమి పార్టీలు పార్లమెంటు ఉభయ సభల్లో అభిశంసన పత్రాలు అందజేశారు. ఈ మేరకు లోక్‌సభ, రాజ్యసభ సెక్రటేరియట్లకు అధికారికంగా వినతి పత్రాలను సమర్పించారు. ప్రస్తుతం ఈ నోటీసుల ఫార్మాట్ నిబంధనలను పార్లమెంటరీ సెక్రటేరియట్లు నిశితంగా పరిశీలిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

మరోవైపు, ప్రతిపక్షాల తీరుపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ సందర్భంగా కేంద్ర

మంత్రి ఎస్.పి. సింగ్ బఘేల్ న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ.. తృణమూల్ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలకు రాజ్యాంగ సంస్థలపై గానీ, ప్రజాస్వామ్య విలువలపై గానీ నమ్మకం లేదని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఆయా సంస్థల ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

చట్టానికి అనుగుణంగానే తమ పార్టీ నోటీసులు అందజేసిందని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ సౌగతారాయ్ అన్నారు. పశ్చిమ బెంగాల్ లో ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో అనేక మంది ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని ఇది సరైనది కాదని ఆయన ఆరోపించారు.

**NSD**

**------------------------**

**RIJIJU-CHANDRASEKHAR**

దేశంలోని అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. దేశంలో సంఖ్య పరంగా తక్కువగా ఉన్న అల్ప సంఖ్యాక వర్గాల గుర్తింపు రక్షణపై బిజెపి నాయకుడు రాజీవ్ చంద్రశేఖర్ ఇచ్చిన ప్రతిపాదనకు సోషల్ మీడియా పోస్ట్‌లో రిజిజు ఈ మేరకు స్పందించారు. అన్ని పథకాలు, కార్యక్రమాలు న్యాయంగా, పారదర్శకంగా సమగ్ర పద్ధతిలో అమలు చేస్తున్నామని, అల్ప సంఖ్యాక వర్గాలు, బలహీన వర్గాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని మంత్రి తెలిపారు. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే నినాదంతో సామరస్యం, న్యాయం స్ఫూర్తిని అందించేందుకు సంబంధిత అధికారులతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతుందని తెలిపారు.

**NSD**

**------------------------**

**JITENDRA SINGH-ENGINE**

తమిళనాడులోని మహేంద్రగిరిలో ఉన్న ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ లో CE20 క్రయోజెనిక్ ఇంజిన్‌ను 22 టన్నుల థ్రస్ట్ వద్ద విజయవంతంగా 'సీ-లెవల్ హాట్ టెస్ట్' నిర్వహించినందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఇస్రో (ISRO) శాస్త్రవేత్తలను అభినందించారు. భారత అంతరిక్ష రంగంలో ఇది మరొక మైలురాయి అని సామాజిక మాధ్యమ వేదికగా మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ పరీక్షలో ప్రధానంగా నోజిల్ ప్రొటెక్షన్ సిస్టమ్, మల్టీ-ఎలిమెంట్ ఇగ్నైటర్ వంటి సరికొత్త సాంకేతికతలను విజయవంతంగా పరీక్షించారు.

**NSD**

-------------------------

**Yuva sangam**

యువ సంగం 6వ విడతకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లో భాగంగా  దేశంలోని యువత ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విద్య మంత్రిత్వ శాఖ పిలుపునిచ్చింది.నమోదు చేసుకోవడానికి చివరి తేదీ మార్చి 18. ebsb.aicte-india.org వెబ్‌సైట్‌ను సందర్శించి  అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.  కాగా ఈ కార్యక్రమం  దేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలు, ఆవిష్కరణ  వ్యవస్థలను యువత తెలుసుకునే అవకాశం కల్పిస్తుంది.

**NSD**

-------------------------

**GOYAL - NXT SUMMIT**

పెట్టుబడులు, తయారీ  ప్రపంచ మార్కెట్లకు భారత్ ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతోందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. NXT సమ్మిట్ 2026ను ఉద్దేశించి ప్రసంగిస్తూ గోయల్... ఇటీవలి సంవత్సరాలలో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, కొత్త పెట్టుబడులను ఆకర్షించి, తయారీ అవకాశాలను విస్తరిస్తున్నా అని తెలిపారు.

**NSD**

-------------------------

**MEA - OMAN**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న వివాదాల కారణంగా ఒమన్‌లోని సోహార్‌లో జరిగిన దాడిలో ఇద్దరు భారతీయ పౌరులు మరణించడం పట్ల విదేశాంగ మంత్రిత్వ శాఖ సంతాపం వ్యక్తం చేసింది. ఈ దాడుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ సోషల్ మాధ్యమ పోస్టులో పేర్కొంది. ఒమన్‌లోని భారత మిషన్ స్థానిక అధికారులతో పాటు యాజమాన్యాలతో కూడా సంప్రదింపులు జరుపుతోందని సాధ్యమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

**-------------------------**

**DAY WOMEN'S HOCKEY**

తెలంగాణలోని గచ్చిబౌలి జి. ఎం. సి. బాలయోగి స్టేడియం వేదికగా జరగనున్న FIH మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫైయర్స్ 2026 ఫైనల్ లో భారత్, ఇంగ్లాండ్ జట్లు తలపడుతాయి. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. ఈ టోర్నీలో ఇరు జట్లు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్‌కు చేరుకున్నాయి.

నిన్న రాత్రి జరిగిన సెమీఫైనల్‌లో సలీమా టెటె నాయకత్వంలోని భారత జట్టు 1-0 తో ఇటలీపై ఘనవిజయం సాధించింది. మ్యాచ్ 40వ నిమిషంలో మనీషా చౌహాన్ గోల్ సాధించి అద్భుతమైన ఆట తీరు కనబరిచారు. ఈ విజయంతో భారత్ ఈ ఏడాది చివరలో జరగనున్న FIH మహిళల హాకీ ప్రపంచ కప్‌కు అధికారికంగా అర్హత సాధించింది. భారత మహిళల జట్టు వరుసగా మూడవసారి ప్రపంచ కప్‌కు క్వాలిఫై అయ్యి సరికొత్త రికార్డు సృష్టించింది.

**NSD**

**-------------------------**

**Kushal das**

ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (AIFF) మాజీ జనరల్ సెక్రటరీ కుశాల్ దాస్ నిన్న మరణించారు. ఆయన వయసు 66 సంవత్సరాలు. 2010 నుండి 2022 వరకు సమాఖ్యకు సేవలందించిన కుశాల్ దాస్ మృతి పట్ల AIFF సంతాపం తెలిపింది. వృత్తిరీత్యా చార్టర్డ్ అకౌంటెంట్ అయిన కుశాల్ దాస్ భారత ఫుట్‌బాల్‌కు క్రీడా నిర్వహణ , పరిపాలనలో కీలక సేవలు అందించారు. దుబాయ్‌లోని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా కూడా కుశాల్ దాస్ సేవలందించారు.

**NSD**

**------------------------**

**MK :: AARTI MP-I 14.03.2026**

**REV. VP - HIMACHAL PRADESH**

Vice President C. P. Radhakrishnan will attend the ninth convocation ceremony of the Central University of Himachal Pradesh in Dharamshala today. He will award gold medals to 12 meritorious students and confer postgraduate degrees on 8 students. A total of 524 students of the university will be awarded degrees during the convocation ceremony. Governor Kavinder Gupta, Chief Minister Sukhvinder Singh Sukhu and Leader of the Opposition Jai Ram Thakur, along with other dignitaries, will also be present on the occasion.

**Ritesh Kapoor, Shimla, mail, 0721HRS**

**MK :: AARTI MP-I 14.03.2026**

**PUNJAB - SHAH RALLY**

Home Minister Amit Shah is scheduled to address a rally in Moga district of Punjab today. Named as the 'Badlav Rally', it is being seen as the BJP's political push in the border state of Punjab ahead of the Assembly elections next year. He is expected to arrive at the venue - Village Killi Chahlan in the afternoon to address the rally. Union Minister of State for

Railways, Ravneet Singh Bittu and senior state BJP leadership would be part of the rally. Large scale security arrangements have been made for the visit.

**RAJESH BALI/JALANDHAR/ MAIL/ 0641 HRS**

**MK MP-I 14.03.2026**

**PM - KOLKATA VISIT**

Prime Minister Narendra Modi will visit Kolkata today and he will inaugurate and lay the foundation stone for multiple development projects worth around 18 thousand 6 hundred 80 crore rupees. In a major boost to road infrastructure in the region, Prime Minister will inaugurate and lay the foundation stone for several National Highway projects with a combined length of more than 420 kilometers, worth around 16 thousand 9 hundred 90 crore rupees. The projects being inaugurated include sections of NH-19 in West Bengal and Jharkhand and NH-114 in West Bengal. These projects are expected to enhance road safety, reduce travel time, ease congestion and pollution, improve regional connectivity, and promote tourism and boost economic growth in the region.

The Prime Minister will also lay the foundation stone for several new National Highway projects. These include five packages of the 231-kilometer long four-lane Kharagpur-Moregram economic corridor section of NH-116A. The project forms part of the economic corridor between Kharagpur and Siliguri and will pass through Paschim Medinipur, Bankura, Hooghly, Purba Bardhaman, Birbhum and Murshidabad districts of West Bengal. Direct Kharagpur-Moregram connectivity will reduce travel distance by around 120 kilometers and save nearly 7 to 8 hours of travel time.

Mr Modi will also lay the foundation stone for the construction of a 5.6-kilometer long four-lane Dubrajpur Bypass on NH-14, which will help decongest the densely built-up areas of Dubrajpur town and reduce travel time by nearly 1 hour. He will also lay the foundation stone for the construction of additional four-lane major bridges over the Kangshabati and Shilabati rivers on NH-14.

During the visit, the Prime Minister will also inaugurate and lay the foundation stone for several shipping and port-related projects. He will inaugurate the mechanization project of Berth No. 2 at Haldia Dock Complex, which will enable efficient, faster and environment-friendly cargo handling. He will also inaugurate the rejuvenation project at Khidderpore

Docks (Dock 1 - West).

In the Railways sector, Prime Minister will flag off the Purulia-Anand Vihar Terminal (Delhi) Express, strengthening rail connectivity between West Bengal, Uttar Pradesh, Bihar, Jharkhand and the national capital region. Prime Minister will also inaugurate six redeveloped railway stations under the Amrit Station Scheme. He will also dedicate to the nation two railway projects -- the 16 km long third rail line between Belda and Dantan, and the Automatic Block Signalling system between Kalaikunda and Kanimohuli. These projects will improve train safety and punctuality, reduce congestion and enhance the overall ease of travel for passengers in the region.

These initiatives reflect the Government's continued commitment to strengthening infrastructure, enhancing connectivity and accelerating economic growth in West Bengal and eastern India.

Prime Minister Modi will also address a political rally organised by the BJP. A large number of people have started coming to Kolkata from all the districts of West Bengal. This marks the beginning of the political campaign of the BJP ahead of the Assembly election in West Bengal.

The Election Commission had already held election preparedness meetings in West Bengal couple of days back in Kolkata.

**KALYAN LAHA/KOLKATA/MAIL/0530HRS**

**NEELAM** **DP-II**
**14.03.2026**

**DAY WOMEN'S HOCKEY**

In Women's Hockey, India will take on England in the Final of the FIH Hockey World Cup Qualifiers 2026 at G. M. C. Balayogi Hockey Ground in Telangana this evening. The match will begin at 7:30 pm. Both the teams have remained unbeaten on their way to the final. Salima Tete led India stormed into the Finals beating Italy 1-nil last night. India's Manisha Chauhan scored the winning goal at the 40th minute. Notably, India secured a berth in the FIH Hockey World Cup, which is to be held this year, after the triumph over Italy. India secured a qualification for the Women's Hockey World Cup for the third time in a row (2018,2022 and 2026).

**SANYUKTA/IANS/NET/1033 HRS**

**NEELAM DP-1**
**14.03.2026**
**JITENDRA SINGH-ENGINE**

Science and Technology Minister Dr Jitendra Singh today congratulated Indian Space Research Organisation, ISRO for a successful sea-level hot test of the CE20 Cryogenic Engine at 22-tonne thrust at the ISRO Propulsion Complex in Mahendragiri, Tamil Nadu. In a social media post, the Minister said that the successful test featuring the nozzle protection system and multi-element igniter marks another important step in strengthening the country's advanced cryogenic propulsion capabilities and further enhancing the reliability of the LVM3 programme.

**<><>RISHU/1000**

**MK MP-I 14.03.2026**

**NEELAM DP-1**
**14.03.2026**
**JITENDRA SINGH-ENGINE**

Science and Technology Minister Dr Jitendra Singh today congratulated Indian Space Research Organisation, ISRO for a successful sea-level hot test of the CE20 Cryogenic Engine at 22-tonne thrust at the ISRO Propulsion Complex in Mahendragiri, Tamil Nadu. In a social media post, the Minister said that the successful test featuring the nozzle protection system and multi-element igniter marks another important step in strengthening the country's advanced cryogenic propulsion capabilities and further enhancing the reliability of the LVM3 programme.

**<><>RISHU/1000**

**NEELAM DP-1**
**14.03.2026**
**RIJIJU-CHANDRASEKHAR**

Union Minority Affairs Minister Kiren Rijiju today said that the Government remains committed to the welfare of all micro-minority communities. Mr Rijiju said this in a social media post after receiving a representation from BJP leader Rajeev Chandrasekhar regarding the need for recognition and protection of micro-minority communities in the

country. The Minister added, all schemes and initiatives are implemented in a fair, transparent, and inclusive manner, ensuring that smaller and vulnerable sections receive due attention.

He further said, the Government will continue engaging with stakeholders to uphold harmony, justice, and the spirit of Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas.

**<><>SAKLEN/RISHU/1111**

**CHIRAG NP-I**
**13.03.2026**
**MEA - OMAN**

External Affairs Ministry has expressed condolences on the death of two Indian nationals in an attack in Sohar, Oman in the ongoing conflict in West Asia. In a social media post, the Ministry also wished speedy recovery to the injured. It further said, India's Mission in Oman is in touch with the local authorities as well as the employer company and is extending all possible assistance.

**SUPARNA/RISHU/2248 HRS**

**MK MP-II**
**14.03.2026**
**KUSHAL DAS-CONDOLENCE**

Former General Secretary of the All India Football Federation (AIFF) Kushal Das passed away yesterday. He was 66. The AIFF condoled the passing of Kushal Das, who served the federation from 2010 to 2022. A Chartered Accountant by profession, Kushal Das brought extensive experience in sports management and administration to Indian football. He also served as the Chief Financial Officer of the International Cricket Council in Dubai, further strengthening his credentials in international sports administration. In November 2010, he took charge as the General Secretary of the All India Football Federation, a position he held for more than a decade. He oversaw landmark events and structural changes that helped raise the profile of the sport in India.

AIFF President Kalyan Chaubey extend condolences to his family and loved ones on behalf of the entire Indian football fraternity.

**VISHAL/CB/CHIRAG/NET/0458 HRS**

**GOYAL - NXT SUMMIT**

Union Minister for Commerce and Industry Piyush Goyal today said that India is becoming an attractive destination for investments, manufacturing, and capturing global markets. Addressing the NXT Summit 2026, Mr Goyal underlined how the Free Trade Agreements concluded by India in recent years are unlocking new investment avenues, expanding manufacturing opportunities and fostering innovation-led growth. He also highlighted the government'scontinued efforts to enhance ease of doing business through measures likecompliance reduction and decriminalisation.